క్లుప్తంగా

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్‌లో శనివారం మండలానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ టి.నాగేశ్వరరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరవుతారని తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థికి ట్యాబ్ బహూకరణ



ట్యాబ్ అందజేస్తున్న మాజీ సర్పంచ్

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని బూరుగడ్డలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి కస్తాల నరేష్ ఇటీవల ప్రకటించిన టెన్త్ ఫలితాలలో 10 జీపీఏ సాధించాడు. శుక్రవారం విద్యార్థిని మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అభినందించి రూ.10 వేల విలువ గల ట్యాబ్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. రాధికా దేశ్‌ముఖ్, ఫణిచరణ్ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలి

గరిడేపల్లి : భారత ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్లుగా ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మేకల వెంకటేశ్వర్లు, సోమయ్య, సుందర్, రమేష్, వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, వీరబాబు, వినోద్, సాగర్‌రెడ్డి, సైదిరెడ్డి, గోపినాయక్, ఆనంద్, రాధాకృష్ణ తదితరులున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



విత్తనాల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

మేళ్లచెరువు : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సీఐ గౌస్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో విత్తనాల దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి సోదాలు ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాల అమ్మకాల నివారణపై టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. రైతులు విత్తనాలు కొన్న దగ్గర రశీదు తప్పనిసరిగా పొందాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



మూసీఒడ్డుసింగారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కిష్టిపాటి అంజిరెడ్డి

పాలకవీడు : గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కృషి చేస్తున్నారని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మూసీఒడ్డుసింగారంలో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారంతో జిల్లా మినరల్ నిధులు రూ.5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. సింగారం గ్రామ సర్పంచ్ బోయ వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ వెంకటయ్య, భిక్షం, కోటయ్య, గౌస్, కొండలు పాల్గొన్నారు.

పాలీసెట్ ఎంట్రన్స్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ



కె.శశివదన్



కె.ఉజ్వాన్

సూర్యాపేటటౌన్ : పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2023 ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలకు చెందిన కె.శశివదన్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, కె.ఉజ్వాన్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. అలాగే ఎల్.భవన స్టేట్ 29వ ర్యాంకుతో పాటు 100లోపు 10 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

'190' భూములకు సాగు నీరందేనా

- ఆర్–9 ఎత్తిపోతల పథకం నుంచి ప్రత్యేక పైప్‌లైన్‌కు నిధులు మంజూరు
- రెండేళ్లైనా ప్రారంభంకాని పనులు
- సాగు నీటి కోసం 190 సర్వే నంబర్ భూముల రైతులు ఎదురుచూపు



190 సర్వే నంబర్ భూముల్లో సాగు చేసిన మెట్ట పంటలు

నడిగూడెం : చెంతనే సాగర్ కాల్వ ఉన్నా పొలాలకు చుక్క నీరు లేదు. సాగు నీరందిస్తే సిరులు పండించుకుంటామని రైతులు ఎన్నో ఏళ్లుగా ప్రత్యేక పైపులైన్ కోసం రైతులు ఎదురు చూస్తున్నా నిరాశే మిగులుతోంది. దీంతో తమకున్న భూములలో వర్షాధార పంటను నమ్ముకొని సాగు చేసుకోవాల్సిన పరిస్థితి. పలువురు రైతులైతే తమ భూములను బీళ్లుగా ఉంచుకుంటున్నారు. ఇది నడిగూడెం మండలం రామాపురం రెవెన్యూ పరిధిలోని 190 సర్వే నెంబర్ భూములకు చెందిన రైతుల పరిస్థితి. ఈ సర్వే నంబర్ పరిధిలో నడిగూడెం మండలంలోని రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్లబెల్లి, ఎకలాస్‌ఖాన్‌పేట తండా, మునగాల మండలంలోని కృష్ణానగర్, బరాఖత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, కోదండ రామాపురం గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల రైతులు సాగు నీరు అందక అవస్థలు పడుతున్నారు.

వర్షాధార పంటలపై ఆధారం

సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా కృష్ణానగర్ సమీపాన ఆర్–9 ఎత్తిపోతల పథకం ఉంది. ఈ పథకం ద్వారా కృష్ణానగర్, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, ఎకలాస్‌ఖాన్‌పేట తండా, బరాఖత్ గూడెం, ముకుందాపురం, తెల్లబెల్లి, కోదండరామాపురం, ఆకుపాముల తదితర గ్రామాలకు సాగు నీరందించాలి. కానీ ఆ ఎత్తిపోతల పథకం డిజైన్ 1600 ఎకరాలు ఆయకట్టు మాత్రమే. కానీ ఈ పథకం ప్రారంభం నాటి నుంచి చివరి భూములకు నీరందడంలేదు. దీంతో రైతులు వర్షాధార పంటలు సాగు చేసుకుంటున్నారు. ఈ విషయమై ఆయా గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు అనేకసార్లు సంబంధిత ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో ప్రభుత్వం సాగు నీటి కోసం ప్రత్యేక పైపులైన్ పథకం మంజూరు చేసింది.

రూ.8.42 కోట్లు మంజూరు

కాగా, ప్రభుత్వం ఆయా గ్రామాల భూములకు ఆర్– 9 ఎత్తిపోతల పథకం ద్వారా ప్రత్యేక పైపులైన్ మంజూరు చేసింది. నాగార్జునసాగర్ ఉప ఎన్నికల సమయంలో నెల్లికల్ ఎత్తిపోతల పథకంతో పాటు ఆర్–9 ఎత్తిపోతల పథకానికి రూ.8.42 కోట్లు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో నిధులు మంజూరై రెండు సంవత్సరాలు అయింది. కానీ నేటికీ నిర్మాణ పనులు ప్రారంభించలేదు. నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడంతో రైతుల ఆశలు అడియాశలుగానే మిగిలాయి. సాగు నీటి సౌకర్యం లేకపోవడంతో కంది, పెసర, బొబ్బెర, పలు రకాల మెట్ట పంటలు సాగు చేసుకుంటున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక పైపులైన్ పనులు ప్రారంభించి, సాగు నీరందించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాం



మా గ్రామానికి చెంతనే సాగర్ ప్రధాన కాల్వపై ఆర్–9 ఎత్తిపోతల పథకం ఉన్నది. అయినా మా ప్రాంతానికి చుక్క నీరు రావడంలేదు, ఏళ్ల తరబడి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎట్టకేలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. తక్షణమే పనులు ప్రారంభించాలి.

– బూసరాజు వెంకన్న, రైతు, రామాపురం

త్వరలో పనులు ప్రారంభిస్తాం

ప్రత్యేక పైపులైన్ కోసం టెండర్ ప్రక్రియ పూర్తయింది. సాగు నీటినందించేందుకు ప్రత్యేక పైపులైన్ నిర్మాణ పనులకు అనుమతి వచ్చింది. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. కాంట్రాక్ట్ దక్కించుకున్న కంపెనీ ప్రతినిధులు పైపుల నమూనాలు సిద్ధం చేస్తున్నారు.

– దుర్గయ్య, ఏఈ నీటిపారుదల శాఖ, నడిగూడెం

అన్ని వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కోదాడ పట్టణం, మండలంతో పాటు అనంతగిరి మండలానికి చెందిన 312 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు 72 మందికి రూ.16 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఆడబిడ్డలు గల కన్నతల్లిదండ్రులు వారి వివాహాలు చేసేందుకు ఇబ్బందులు పడొద్దని సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లి అప్పులపాలైన వారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేసి ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవితా రాధారెడ్డి, చుండురు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, ప్రజాప్రతినిధులు దొంగల లక్ష్మీనారాయణ, శంరెడ్డి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, అధికారులు, నాయకులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర కుంకుమార్చనలు



సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం సహస్ర కుంకుమార్చనలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకుడు హరీష్‌కుమార్ చార్యులు, యరగాని కిరణ్‌కుమార్‌గౌడ్, ఉపేందర్, రమేష్, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి మృతి తీరని లోటు



వెంకటరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి



వెంకటరెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పులిచింతల వెంకటరెడ్డి (69) శుక్రవారం గుండెపోటుతో మరణించారు. ఆయన మృతదేహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి సందర్శించి ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆయన మృతదేహంపై పలువురు సీపీఎం నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. ఆయన మరణం తీరని లోటని వారు పేర్కొన్నారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, సీపీఐ నాయకులు యల్లావుల రాములు, పి.బాబు, కె.శ్రీనివాస్, డి.మల్లీశ్వరి, జి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా నాయకుడు శీలం శ్రీను, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, నాయకులు రేపాకుల కోటయ్య, పులిచింతల అంజిరెడ్డి, వీరబాబు, యోహాన్, ముక్కంటి, సైదులు తదితరులు ఉన్నారు.

నిప్పంటుకుని జామాయిల్ చెట్లు దగ్ధం

చివ్వెంల : నిప్పంటుకుని జామాయిల్ చెట్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రం శివారు సూర్యాపేట–ఖమ్మం రహదారి పక్కన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం పట్టణానికి చెందిన నాగేశ్వర్‌రావు 3 ఎకరాల భూమిలో నాటిన జామాయిల్ చెట్లలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ఒక్కసారిగా మంటలు లేచాయి. దీంతో రహదారిపై వెళ్తున్న వాహనదారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. ప్రమాదంలో సుమారు 1500 చెట్లు కాలిపోయాయి.

'డబుల్' అవకతవకలపై ఆందోళన

- అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపణ
- దారికి అడ్డంగా ముళ్లకంచె వేసి, ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం
- డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద ఉద్రిక్తం



విభళాపురంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ధర్నా చేస్తున్న పేదలు, సీపీఎం నాయకులు

మోతె : మండలంలోని విభళాపురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై అనర్హులకు మంజూరు చేయించారని ఆరోపిస్తూ శుక్రవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఇళ్ల వద్ద సీపీఎం ఆధ్వర్యంలో పేదలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. పేదలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల ముందు దారికి అడ్డంగా ముళ్ల కంచె వేసి ధర్నా చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఇళ్ల ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే రావాలని నినాదాలు చేశారు. కాగా రెండు నెలల క్రితం రెవెన్యూ అధికారులు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి ఆర్డీఓ, కలెక్టర్‌లకు లబ్ధిదారుల జాబితా పంపించారు. కలెక్టర్ పరిశీలన అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక చేశారు. అయితే స్థానిక ఎంపికైన కొందరు లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించి వారి స్థానంలో బీఆర్ఎస్ పార్టీ అనుచరులను జాబితాలో చేర్చారని పేదలు ఆరోపిస్తున్నారు. ఇళ్ల ప్రారంభోత్సవాన్ని అడ్డుకున్న పేదలు, సీపీఎం నాయకులపై దాడి చేసిన మోతె ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొదటి లిస్టులో ఉన్న అర్హుల పేర్లు తొలగించి రెండవ లిస్టు తయారు చేసి అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. అర్హులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు. పోలీసుల బెదిరింపులకు భయపడేదే లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు వెలుగు చేగువేరా, మణెమ్మ, రావుల సావిత్రి, వేముల నర్సమ్మ, మైనంపాటి వీరారెడ్డి, నవీన్‌రెడ్డి, రాధ, పవన్, శ్రీనివాస్, యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మహిళలు

విద్యుదాఘాతంతో గేదె మృతి

మద్దిరాల : విద్యుదాఘాతంతో గేదే మృతి చెందిన సంఘటన కుక్కడంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కుక్కడం గ్రామానికి చెందిన బర్పటి సోమయ్య తన వ్యవసాయ పొలంలో గేదెలను మేత కోసం వదిలిపెట్టాడు. అయితే ఇటీవల ఈదురుగాలులకు విద్యుత్ వైర్లు తెగిపోవడంతో వాటికి మరమ్మతులు చేపట్టకుండా తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కానీ శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయడంతో ఆ తీగలకు విద్యుత్ సరఫరా అయ్యింది. ఈ క్రమంలో అక్కడే మేత మేస్తున్న గేదె విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి గేదె మృతి చెందింది. బాధిత రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మండల కమిటీ ఎన్నిక

పెన్‌పహాడ్ : ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సందీప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా జానీ, సంయుక్త కార్యదర్శులుగా పేరమయ్య, హరీష్, కోశాధికారిగా నాగరాజును ఎన్నుకున్నారు.

మంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం



మంత్రి హరీష్‌రావుకు స్వాగతం పలుకుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు, నాయకులు

హుజూర్‌నగర్ : నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం హుజూర్‌నగర్‌కు వచ్చిన మంత్రి హరీష్‌రావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రికి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మంత్రికి స్థానిక నాయకులను పరిచయం చేశారు. అనంతరం మంత్రి హుజూర్‌నగర్‌లో పాల్గొనాల్సిన కార్యక్రమాలకు హాజరు కాకుండానే మఠంపల్లి వెళ్లిపోయారు. దీంతో పులువురు నిరాశ చెందారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో అమలు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో సీపీఎంకు చెందిన పలు కుటుంబాల వారు శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న వారికే ప్రజలు తమ మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నారని అన్నారు. గెలిచే పార్టీలోనే మరింత గౌరవం దక్కుతుందని వారు భావిస్తూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బి.భిక్షం, బి.మైసయ్య, బి.వెంకన్న, బి.గురవయ్య, బి.అంజయ్య, బి.గోపి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి.శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కె.వెంకట్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి రామారావు, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్, పి.ఆనంద్ బాబు, కె.నాగరాజు, పి.అంజి, ఎం.నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



జ్వర పీడితులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వేపలసింగారంలోని వీధులను ఆయన గ్రామ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాల పారిశుభ్రతతో ప్రజలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉంటే దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగీ, బోధకాలు, మెదడువాపు, వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ఇంటి ఆవరణలో పగిలిన కుండలు, పాత టైర్లు, డిస్పోజబుల్ గ్లాసులు లేకుండా చూసుకోవాలనారు. అనంతరం ఇటీవల జ్వరాల బారిన పడిన ఇళ్లలో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ఆయన వెంట మలేరియా నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, ఏఎన్ఎం సావిత్రి, ఇందిరాల రామకృష్ణ, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

హుజూర్‌నగర్ : ట్రెజరీ ద్వారా తమకు జీతాలు చెల్లించాలని వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌కు వచ్చిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ రమేష్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ పరిధిలోని 19 వైద్యశాలలు మెడికల్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసినందున అందులో పనిచేస్తున్న ఉద్యోగులతో కలిపి పోస్టులను రీస్ట్రక్చర్ చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పడకల సంఖ్య పెంచుతూ వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వచ్చిన వైద్యశాలలకు ఉద్యోగులను కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.మల్లయ్య, కె.పరాబ్ కుమార్, ఎ.సతీష్, పి.పుష్ప, వెంకటరమణ, విజయరాణి, బుజ్జి, నాగశేషమ్మ, సునిత, హైమావతి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు కేటాయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి



సమావేశంలో మాట్లాడుతున్న పద్మావతిరెడ్డి

కోదాడరూరల్ : అనర్హులకు ఇళ్లు కేటాయించిన అధికారులు, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి డిమాండ్ చేశారు. మోతె మండలంలోని అప్పన్నగూడెంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై పట్టణంలోని కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అప్పన్నగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్, ఎంపీటీసీలు ఈ నెల 24న రూ.10 వేల చొప్పున తీసుకొని అనర్హులకు ఇళ్లు ఇచ్చారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఇళ్లు లేని పేదలను గుర్తించి కేటాయించమంటే అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా పంపిణీ చేయడం సరికాదన్నారు. ఈ విషయాన్ని కొందరు మహిళలు ఎంపీటీసీని ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. స్థానికులు ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు తెలిపిన పట్టించుకోకుండా ఉండడం శోచనీయమన్నారు. మహిళలపై దాడులు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని అన్నారు.

అరాచకాలను ప్రశ్నిస్తూనే ఉంటాం



మాట్లాడుతున్న ఏపూరి సోమన్న

తుంగతుర్తి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నియోజకవర్గంలో చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టయిన ఎమ్మార్పీఎస్ నాయకులను పరామర్శించి మాట్లాడారు. దళితబంధు పథకంలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అఖిలపక్ష నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలతో పాటు అడ్వకేట్ యుగేంధర్‌పై దాడిని నిరసిస్తూ తిరుమలగిరిలో చేపట్టిన బంద్‌కు ప్రజలు, వర్తక సంఘాల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. దళితబంధులో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు దళితులను ఎమ్మెల్యే దూషించారని అన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు వైఎస్సార్‌టీపీ నాయకులు చింతకుంట్ల పరమేష్, మందుల రామ్, ఏపూరి యాకన్న, దున్నపోతుల చంద్రశేఖర్, ఋషి, దిలీప్, మహేష్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ జ్యోతిరాణి

అర్వపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేయాలని అర్వపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్యయాదవ్, సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి కోరారు. శుక్రవారం గ్రామంలో జరిగిన బూత్ కమిటీల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నాయకత్వంలో బీఆర్ఎస్‌కు మూడోసారి గెలుపు ఖాయమని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు కసనబోయిన వెంకన్న, ఇన్‌చార్జిలు సీహెచ్ తిరుపతయ్య, ఎల్. లింగరాజు, మెండె సురేష్, ఇటికాల సాయిలు, ఉప్పుల లింగరాజు, డి.ప్రభాకర్, కె.శ్రీను, కూరాకుల శేఖర్, మైబెల్లి, సైదులు, వేముల గణేష్, ఉయ్యాల రాము, మధు, వెంకన్న, శ్రీను, లింగమల్లు, రవి, సైదులు, బాషా, వెంకన్న పాల్గొన్నారు.